సంపుటి: 1 | సంచిక: 268 | పేజీలు: 6 | వెల: 2/- https://yaadharthavaadhi.in గురువారం, 27 ఏప్రిల్ 2023
Circulated in: Hyderabad, Siddipet, Sircilla, Khammam, Karimnagar, Nizamabad, Jangaon, Warangal, Mahaboobnagar, Kurnool, Vijayawada, Rajahmundry, Vizag



## మావోయిస్టుల మెరుపు దాడి..

# 11 మంది జవాన్ల మృతి

### దంతేవాడలో జవాన్లు ప్రయాణిస్తున్న బస్ పేల్చివేత

రాయ్‌పూర్ ఏప్రిల్ 26(యదార్థవాది) ఛత్తీస్‌గడ్ లో మావోయిస్టులు మరోసారి పంజా విసిరారు. అదును చూసి భద్రతా బలగాలపై దాడులకు దిగిన మావోయిస్టులు మరో ఘాతుకానికి పాల్పడ్డారు. దంతేవాడలోని అరన్ పూర్ ప్రాంతంలో జవాన్లు ప్రయాణిస్తున్న మినీ బస్సును ఐఈడీ మందు పాతర పెట్టి పేల్చేశారు. ఈ ఘటనలో 11 మంది జవాన్లు అక్కడికక్కడే మృతి చెందారు. మరణించిన జవాన్లను డిఫెన్స్ రీసెర్చ్ టీంకు చెందిన వారిగా గుర్తించారు ఆర్మీ అధికారులు. మృతుల్లో 10 మంది డీఆర్జీ జవాన్లు, డ్రైవర్ ఉన్నట్లు అధికారికంగా వెల్లిడిరచారు. అరన్ పూర్ లో మవోయిస్టుల ఉనికి ఉందన్న పక్కా సమాచారంతో డీఆర్జీ బృదం, నక్సల్ వ్యతిరేక ఆపరేషన్ చేపట్టింది. జవాన్లు పహారా ముంగించుకుని తిరిగి తమ కార్యాలయానికి వెళ్తున్న సమయంలో మావోయిస్టులు మందుపాతరతో మినీ బస్సును పేల్చేశారు.

మిగతా 2లో..



## రైతన్నలకు ప్రభుత్వం అండ

### సిరిసిల్ల జిల్లా నష్టంపై అధికారులతో కేటీఆర్ సమీక్ష

హైదరాబాద్ ఏప్రిల్ 26(యదార్థవాది) రాష్ట్రంలో కురుస్తున్న అకాల వర్షాలు నేపథ్యంలో రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కే. తారక రామారావు తెలిపారు. రాష్ట్రంలోని రైతులు ఆందోళన చెందవద్దని, వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని కేటీఆర్ తెలిపారు.దురదృష్ట వశాత్తు రాష్ట్రంలో కురుస్తున్న వర్షాల వలన రైతులకు ఎదురవుతున్న ఇబ్బందుల పట్ల ఆవేదన వ్యక్తంచేశారు. ఈ కష్టకాలంలో రాష్ట్రంలోని ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులంతా రైతులకు భరోసా ఇవ్వాలన్నారు. పార్టీ ఎమ్మెల్యేలు, ఇతర ప్రతినిధులంతా క్షేత్రస్థాయిలో పర్యటించి స్థానిక అధికారులతో సమన్వయం చేసు కుంటూ పరిస్థితులను పర్యవేక్షించాలని కోరారు. ఇటీవల కురిసిన అకాల వర్షాల నేపథ్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్ స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులకు భరోసా ఇచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ గుర్తు చేశారు. రైతుల విషయంలో

మిగతా 2లో..



## టిడిపి నేతకు జీవిత ఖైదు

### బాలిక ఆత్మహత్య కేసులో పోక్సో కోర్టు తీర్పు

విజయవాడ ఏప్రిల్ 26(యదార్థవాది)బాలిక ఆత్మహత్య కేసులో టీడీపీ నేత వినోద్ కుమార్ జైన్‌కు పోక్సో కోర్టు జీవిత కాల శిక్ష, మూడు లక్షల జరిమానా విధించింది. సెక్షన్ 305 కింద జీవితకాల జైలుశిక్షను విధిస్తూ కోర్టు తీర్పునిచ్చింది. పోక్సో యాక్ట్ 9,10 సెక్షన్ల కింద ఏడేళ్ల కఠిన కారాగార శిక్ష విధించింది. బాలికను లైంగికంగా వేధించిన వినోద్‌జైన్, ఆమె ఆత్మహత్యకు కారకుడయ్యాడు. మూడు లక్షల

మిగతా 2లో..

# దాచుకో.. దోచుకో.. ఇదే చంద్రబాబు లక్ష్యం

రాబోయే రోజుల్లో ఆయన మరిన్ని అబద్ధాలు చెబుతాడు
చంద్రబాబును ముసలి పులితో పోల్చిన జగన్
జగనన్న వసతి దీవెన పథకం నిధుల విడుదల
అనంతపురంలో బాబుపై జగన్ విమర్శలు



అనంతపురం ఏప్రిల్ 26(యదార్థవాది)మళ్లీ మోసం చేసేందుకు చంద్రబాబు పాత డైలాగులు చెపుతున్నారని నార్పల సభలో సిఎం జగన్ విరుచుకుపడ్డారు. పులి కథ చెప్పి బాబుపై సెటైర్లు వేశారు. నిత్యం రాజకీయాల మధ్య బతుకున్నామంటూ నరమాంసం తినే పులి మారిందంటే నమ్ముతారా అని ప్రశ్నించారు. వచ్చీ రాని ఇంగ్లీషుతో జాతీయ మీడియాకు ఇంటర్వ్యూ ఇచ్చిన చంద్రబాబు, దోచుకో తినుకో దాచుకో అనే సిద్ధాంతాన్ని అవలంబిస్తున్నారని అన్నారు. పంచతంత్ర కథలో ముసలి పులిగా చంద్రబాబును పోల్చారు. చంపి దోచుకున్న నగా నట్రాను పులి జనానికి ఎరవేసిందని నార్పల సభలో చంద్రబాబును ఘాటుగా విమర్శించారు. పులి వచ్చిన వాళ్లను వచ్చినట్టు తినడం నేర్చుకొని అబద్ధాలతో చంద్రబాబు ఇండస్ట్రీని నిర్మించుకున్నారని విమర్శల వర్షం కురిపించారు. రైతులను

మిగతా 2లో..



## ఏపీలో ఇంటర్ ఫలితాలు విడుదల




దుమ్మురేపిన అమ్మాయిలు..
77 శాతం ఉత్తీర్ణతతో
కృష్ణా జిల్లా టాప్

2లో..




## కేసీఆర్‌కు ఇవే చివరి ఎన్నికలు

గద్దర్ విమర్శ..
పేపర్ లీకేజీ కేసు సీబీఐ విచారణ చేస్తే మరిన్ని నిజాలు బయటకు: షర్మిల

2లో..



## ప్రకాశ్ సింగ్ బాదల్‌కు ప్రధాని మోడీ నివాళి

న్యూఢిల్లీ ఏప్రిల్ 26(యదార్థవాది)పంజాబ్ మాజీ ముఖ్యమంత్రి, శిరోమణి అకాలీ దళ్ అగ్రనేత ప్రకాశ్‌సింగ్ బాదల్ (95) భౌతికదేహానికి ప్రధాని మోడీ నివాళులు అర్పించారు. ఢిల్లీ నుంచి చండీగఢ్‌లోని శిరోమణి అకాలీదళ్ (ఎస్ఎడి) పార్టీ కార్యాలయానికి చేరుకున్న ప్రధాని ఆయనకు నివాళులర్పించారు. ప్రకాష్ సింగ్ బాదల్ మృతి చెందడం తనకు వ్యక్తిగతంగా తీరని లోటని ప్రధాని అన్నారు. తాను ఆయనతో చాలా దశాబ్దాలుగా సన్నిహితంగా ఉన్నానని

మిగతా 2లో..



## దుల్హన్ పథకాన్ని అటకెక్కించిన జగన్

- ముస్లింలకు ఇవ్వాల్సిన పథకాలకు వైసీపీ తిలోదకాలు
- పల్నాడు జిల్లా పర్యటనలో చంద్రబాబు విమర్శలు

పల్నాడు ఏప్రిల్ 26(యదార్థవాది) జగన్ ప్రభుత్వం మైనారిటీలను మోసం చేసిందని టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు విమర్శించారు.మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ టీడీపీ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేశామని, కర్నూలులో ఉర్దూ యూనివర్సిటీ పెట్టిన ఘనత తమదేనని చంద్రబాబు అన్నారు. దుల్హన్ పథకం అమలు చేశామని, దీనిపై వైసీపీ నిబంధనలు పెట్టి, దుల్హన్ పథకాన్ని నాశనం చేసిందన్నారు. చంద్రబాబు బుధవారం పల్నాడు జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా టీడీపీ నేత సుభాని అకాల మరణానికి సంతాపం తెలుపుతూ కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అనంతరం చంద్రబాబు మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతి మసీదుకు రిజిస్ట్రేషన్ చేయించాలని, కరెంట్ బిల్లులో సబ్సిడీ ఇవ్వాలనే విషయాన్ని తప్పకుండా పరిశీలనలోకి తీసుకొని హామీ

మిగతా 2లో..



## జోకుడుతోనే.. మంత్రి అయిన జోగు

- టీఎస్ పీఎస్ సీ బోర్డుపై నమ్మకం పోయింది
- లీకేజీ కేసులో కెటిఆర్‌ను బర్తరఫ్ చేయాలి
- సిట్టింగ్ జడ్జితో విచారణకు ఆదేశించాలి
- నిరుద్యోగులకు లక్షా 60 వేల నిరుద్యోగ భృతి
- నిరుద్యోగ ర్యాలీలో రేవంత్ డిమాండ్

2 లో..

## వివేకా హత్య ఆస్తికోసం కాదు

- అలా నిజమైతే సునీతను హత్య చేస్తారు
- వివేకాపై అసభ్య కథనాలు తగదన్న షర్మిల



హైదరాబాద్ ఏప్రిల్ 26(యదార్థవాది)వైఎస్ వివేకానందరెడ్డిది ఆస్తికోసం జరిగిన హత్య కాదని వైఎస్ షర్మిల సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆస్తికోసమే అయితే ..సునీతను హత్య చేస్తారని అన్నారు. అయితే చనిపోయిన..మనలో లేని వివేకా గురించి ఓ వర్గం మీడియా

మిగతా 2లో..

పాస్ పోర్ట్ దరకాస్తు చేసుకుంటే కేవలం రెండు మూడు రోజుల్లోనే స్లాట్ దొరికేది. కానీ, ప్రస్తుతం.. ఒక స్లాట్ బుక్ కావడానికి 30 నుంచి 40రోజుల టైం పడుతుంది. దీన్ని దృష్టిలో ఉంచుకొని పాస్ పోర్ట్ సేవా కేంద్రం ప్రత్యేక డ్రైవ్ ను ఏర్పాటు చేయాలని నిర్ణయించుకుంది. దీనివల్ల ఆఫీసుల చుట్టు తిరిగేవాళ్ల టైం సేఫ్ అవ్వడమే కాకుండా.. రద్దీ తగ్గడం, పాస్ పోర్ట్ పని తొందరగా జరుగుతుందని అధికారులు భావిస్తున్నారు. ఏప్రిల్ 29 నుంచి ప్రతీ శనివారం పాస్ పోర్ట్ సేవా కేంద్రాలు తెరిచి ఉంటాయి. రాష్ట్ర వ్యాప్తంగా వాటి ద్వారా 3,056 కొత్త స్లాట్లను విడుదల చేస్తారు. ఈ డ్రైవ్ వల్ల కొత్త వారితో పాటు.. ఎక్కువ రోజుల గ్యాప్ తో స్లాట్ బుక్ చేసుకున్నవాళ్లు రీ షెడ్యూల్ చేసుకోవచ్చు. పాస్ పోర్ట్ డ్రైవ్ లో కరీంనగర్, నిజామాబాద్ జిల్లాల్లో ఒక్కొక్కటి చొప్పున.. హైదరాబాద్ సిటీలో బేగంపేట్, అమీర్ పేట్, టోలీచౌకీ ప్రాంతాల్లో కొత్త కేంద్రాలు ఏర్పాటు చేస్తారు. దరఖాస్తు చేసుకునేవాళ్లు ఏప్రిల్ 27, గురువారం సాయంత్రం 4 గంటల నుండి పాస్‌పోర్ట్ సేవా వెబ్‌సైట్ లేదా పఖజీబబూనీసబిబ౹లజీ యాప్ ద్వారా అపాయింట్మెంట్ కోసం నమోదు చేసుకోవచ్చు.

## తడిసిన ధాన్యాన్ని కొర్రీలు లేకుండా కొనండి

### అధికారులను ఆదేశించిన మంత్రి జగదీశ్ రెడ్డి

### ధాన్యం కొనుగోళ్లపై కలెక్టరేట్‌లో సమీక్షించిన మంత్రి

**సూర్యాపేట,ఏప్రిల్26 (యదార్థవాది)** వరి ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని, కొర్రీలు లేకుండా తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయాలని జిల్లా అధికారులు, మిల్లర్లను మంత్రి జగదీష్ రెడ్డి ఆదేశించారు. అకాల వర్షాలతో జరిగిన పంట నష్టం, వరి ధాన్యం కొనుగోళ్ల వేగవంతంపై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అధికారులతో మంత్రి జగదీష్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ధాన్యం కొనుగోళ్లలో జాప్యం సహించేదిలేదని స్పష్టం చేశారు. ప్రకృతి ప్రకోపంతో ధాన్యం సేకరణకు ఆటంకాలు ఏర్పడుతున్నాయని, ఎన్ని ఇబ్బందులు ఎదురైనా వరి ధాన్యం సేకరణను మరింత వేగవంతం చేయాలని ఆదేశించారు. తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయాలని సూచించారు. అకాల వర్షాలతో నష్టపోయిన పంట వివరాలను యుద్ధ ప్రాతిపదికన సేకరించి.. నివేదిక అందించాలని మంత్రి జగదీష్ రెడ్డి ఆదేశించారు. మూడు రోజుల్లో పూర్తి వివరాలను సేకరించి రైతులను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. వరి ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి.. అదనపు అధికారులతో పర్యవేక్షించాలని కోరారు. ఎన్నికల నేపథ్యంలో మళ్లీ ప్రతిపక్ష నాయకులు చిల్లర రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. కేసీఆర్ గుండెల్లో రైతులు ఉన్నారని, వ్యవసాయానికి గౌరవం పెరిగింది ముఖ్యమంత్రి వల్లే అని చెప్పారు. తెలంగాణలో వ్యవసాయ సాగుకు అందిస్తున్న సహకారం, పథకాలు దేశంలోని ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా అమలు చేయడం లేదన్నారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, పండించిన ప్రతి గింజను కూడా కొంటామని స్పష్టం చేశారు.

## విదేశీ విద్యార్థులకు మొండిచేయి

### వారికి బకాయిలు చెల్లించడంలో జగన్ విఫలం

### మండిపడ్డ మాజీమంత్రి కొల్లు రవీంద్ర

**అమరావతి,ఏప్రిల్26 (యదార్థవాది) :** విదేశీ చదువు కోసం వెళ్లిన వారి బకాయిలను జగన్ ప్రభుత్వం చెల్లించలేదని టీడీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. విద్యార్థుల బతుకులు బుగ్గిపాలు చేశారని కొల్లు మండిపడ్డారు. వైసీపీ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. బుధవారం ఆయన అమరావతిలో మీడియాతో మాట్లాడుతూ వైసీపీ నాయకులను సీఎం జగన్ బందిపోటు దొంగల్లా మార్చారని ఆరోపించారు. ముఖ్యమంత్రి తన అక్రమార్జన కోసం విద్యార్థులను గంజాయికి బానిసలుగా మార్చారని విమర్శించారు. విద్యార్థులను సత్యనాదెండ్లగా మారుస్తానంటూనే గంజాయికి బానిసలుగా మార్చారన్నారు. నాలుగు ఏళ్లలో 2 వందల మంది విద్యార్థులను మాత్రమే విదేశీ విద్యకు పంపడం సిగ్గుచేటన్నారు. రాష్ట్రంలోని భవిష్యత్ తరాల పరిస్థితి అగమ్య గోచరంలోకి నెట్టారన్నారు. ముఖ్యమంత్రి బటన్‌లు నొక్కి రాష్ట్రాభివృద్ధిని దిగజార్చారని దుయ్యబట్టారు. సీఎంను ఇంటికి పంపడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. విద్యార్థుల తరపున పోరాడటానికి టీడీపీ సిద్ధంగా ఉందని, రాష్ట్రానికిమళ్లీ మంచిరోజులు రావాలని కొల్లు ఆకాంక్షించారు.

## కెసిఆర్ సమక్షంలో బిఆర్ఎస్‌లో చంద్రాపూర్ నేతలు

**హైదరాబాద్,ఏప్రిల్26 (యదార్థవాది) :** బీఆర్ఎస్ పార్టీ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ సమక్షంలో మహారాష్ట్రకు చెందిన చంద్రపూర్ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆ నాయకులందరికీ సీఎం కేసీఆర్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. భారీ ఎత్తున నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు.మహారాష్ట్రలో బీఆర్ఎస్ పార్టీ మూడు బహిరంగ సభలను విజయవంతంగా నిర్వహించిన సంగతి తెలిసిందే. నాందేడ్, కంధార్ లోహా, ఔరంగాబాద్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ సభలు విజయవంతం అయ్యాయి. దీంతో ఆ రాష్ట్రానికి చెందిన పలువురు నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరేందుకు ఆసక్తి చూపుతున్నారు.

ప్రయోజనాలను దెబ్బతీస్తోన్న వారికి సరైన సమయంలో బుద్ధి చెబుతామని వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి హెచ్చరించారు. తెలంగాణ వ్యతిరేకులు ఆది నుంచి కుట్రలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. తెలంగాణ పునర్నిర్మాణాన్ని తాము గురుతర బాధ్యతగా భావిస్తున్నామని నిరంజన్ రెడ్డి తేల్చిచెప్పారు. వనపర్తి మండలం అప్పాయపల్లి, అప్పాయపల్లి పరిధిలోని తండాల్లో పల్లెనిద్రలో భాగంగా ఈ ఉదయం మార్నింగ్ వాక్ లో పర్యటించిన రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గ్రామస్తుల సమస్యలు తెలుసుకున్నారు. ఆది నుంచి తెలంగాణకు అడ్డుపడి, కించపరిచే వాళ్ళు ఏ పార్టీలో ఉన్నా అదే రీతిని అవలంబిస్తున్నారని మంత్రి మండిపడ్డారు. తెలంగాణతో పోల్చితే ఏ రాష్ట్రం కూడా మన దరిదాపున లేదన్నారు. బిఆర్ఎస్ వట్టిమాటలు, గాలి మాటలు చెప్పే పార్టీ కాదన్నారు. దేశ ప్రధానిగా ఉన్న మోదీ.. ఆయన సొంత రాష్ట్రం గుజరాత్‌లో కూడా ఎక్కడా అభివృద్ధి కనిపించటం లేదని విమర్శించారు. తెలంగాణ ఉద్యమంలో ఎక్కడ కనపడని వాళ్ళు యాత్రల పేరిట తిరుగుతున్నారని సంక్షేమం మీద అత్యధికంగా ఖర్చు చేస్తున్న రాష్ట్రం తెలంగాణ మాత్రమే అని స్పష్టం చేశారు. తెలంగాణలో అమలవుతు న్న సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడా లేవన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఇలాంటి పథకాలు లేవని స్పష్టం చేశారు. ఆకర్షణీయ నినాదాలు ఇవ్వడంలో బీజేపీ ఫస్ట్ ఉంటుందని నిరంజన్ రెడ్డి విమర్శించారు. తెలంగాణ సగటు ఆర్థిక వృద్ధిరేటు 11.7 శాతంగా ఉందన్నారు. భారతదేశం సగటు ఆర్థిక వృద్ధిరేటు 6 శాతమే అని తెలిపారు. తెలంగాణ జీఎస్‌డీపీలో వ్యవసాయ రంగందే 21 శాతం అని పేర్కొన్నారు. విద్యుత్ వినియోగంలో తెలంగాణ నంబర్ వన్‌గా ఉందన్నారు. ఐటీ, పెట్టుబడుల ఆకర్షణలో తెలంగాణనే ముందుందన్నారు. పెట్టుబడుల ఉపసంహరణ పేరుతో ప్రభుత్వరంగ సంస్థలను అమ్మేస్తున్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు అమ్మడం ద్వారా రిజర్వేషన్లు అందక నష్టపోతున్నారని తెలిపారు. బీజేపీ నాయకులు అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని నిరంజన్ రెడ్డి ధ్వజమెత్తారు. మేకిన్ ఇండియా అట్టర్ ఫ్లాప్ అయిందన్నారు. ఐదు కోట్ల ఉద్యోగాల నుంచి 3



కోట్ల ఉద్యోగాలకు పడిపోయిందన్నారు. దేశంలో 45 ఏండ్లలో ఎప్పుడూ లేనంతగా నిరుద్యోగం పెరిగిపోయిందన్నారు. 15 లక్షలకు పైగా కేంద్రంలో ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. మోదీ నియమించుకున్న ఆర్థికవేత్తలు తమ పదవులకు రాజీనామా చేస్తున్నారు. ఇప్పటికైనా మోదీ ఆత్మవిమర్శ చేసుకోవాలని సూచించారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులు, ప్రాజెక్టులు, విద్యాసంస్థలు, వర్సిటీల కోసం బండి సంజయ్ మాట్లాడితే బాగుంటుందని మంత్రి సూచించారు. కృష్ణా నదిలో వాటా ఇవ్వాలని యాత్ర చేయాలి. కాళేశ్వరం ప్రాజెక్టుకు ఏదైనా సాయం చేయాలని యాత్ర చేయాలి. రైతుబంధు, రైతుబీమా దేశ వ్యాప్తంగా అమలు చేయాలని యాత్ర చేయాలి. బండి సంజయ్‌కు ఉన్న అవగాహన గుండు సున్నా అని నిరంజన్ రెడ్డి తెలిపారు.

## దేశంలో శాంతికి విఘాతం కలిగిస్తున్న బిజెపి

### అభివృద్ధిని ఊరూరా చాటాలన్న మంత్రి వేముల



**నిజామాబాద్,ఏప్రిల్26 (యదార్థవాది) :** దేశంలో మతం, కులం పేరిట కొందరు చిల్లర రాజకీయాలు చేస్తున్నారంటూ బిజెపిపై మంత్రి వేముల ప్రశాంత రెడ్డి మండిపడ్డారు. తెలంగాణ అభివృద్ధి ఇప్పుడు దేశానికి ఆదర్శంగా నిలిచిందని అన్నారు. బిజెపితో అందరూ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉన్నదన్నారు. కొందరు మతం మీద, కొందరు కులంపేరు మీద చిల్లరమల్లర రాజకీయాలు కోసం ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. దేశం అన్ని మతాలను, అన్నీ కులాలను సమాంతరంగా ఆదరించే గొప్ప సంస్కృతి మనదన్నారు. దేశంలో ఎన్నో పెద్ద రాష్ట్రాలున్నాయి. మహారాష్ట్ర, తమిళనాడు, కర్నాటక, గుజరాత్‌లు ఎప్పటి నుంచో రాష్ట్రాలుగా ఉన్నాయ్. వాటన్నింటిని అదిగమించి రాష్ట్ర తలసరి ఆదాయంలో మనం దాటిపోయాం అన్నారు. సంపద సృష్టిస్తూ పేదలకు పంచుతున్నాం. గతంలో ఎటువంటి కరెంటు గోసలుండెనో తెలుసు. ఈ రోజు బ్రహ్మాండంగా 24 గంటలు కరెంటు అన్నిరంగాలకు ఇచ్చుకుంటున్నామంటే అది కెసిఆర్ ఘనత అని అన్నారు. ధ్యానం పండించడంలో నెంబర్ వన్ స్థాయికి ఎదుగుతున్నాం అంటే సీఎం కేసీఆర్ తీసుకున్న నిర్ణయాలే అన్నారు. ప్రభుత్వం వైద్యం, విద్యపై దృష్టి సారిస్తుంది. బిఆర్ఎస్‌కు తిరుగులేదని.. మీరిచ్చే దీవెన, మీరిచ్చే ఆశీస్సులు.. బలమే మళ్లీ కెసిఆర్ గెలవబోతున్నారని అన్నారు. దేశానికే తలమానికంగా ఉండేలా రాష్ట్రం తయారు అయ్యిందన్నారు. టిఆర్ఎస్ శ్రేణులు పార్టీ విజయాలను ముందుకు తీసుకుని వెళ్లాలని అన్నారు. కెసిఆర్ ప్రజా సంక్షేమంపై చర్చ చేయాలన్నారు.

## ఉత్తరాఖండ్ మంత్రి చందన్ రామ్‌దాస్ మృతి

**డెహ్రాడూన్,ఏప్రిల్26 (యదార్థవాది) :** ఉత్తరాఖండ్ సాంఘీక సంక్షేమ, రవాణా శాఖ మంత్రి చందన్ రామ్ దాస్(63) గుండెపోటుతో హఠాన్మరణం చెందారు. బగేశ్వర్ జిల్లా ఆస్పత్రి ఐసీయూలో చికిత్స పొందుతూ బుధవారం కన్నుమూశారు. చందన్ రామ్ దాస్ మృతి తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామీ తెలిపారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. 'నా కేబినెట్ మంత్రి హఠాన్మరణం విస్మయానికి గురి చేసింది. ఆయన నష్టాన్ని ఎవరూ భర్తీ చేయలేరు. సామాజిక సేవ, రాజకీయాల్లో ఆయన లోటు పూడ్చలేనిది.' అని ధామీ ట్వీట్ చేశారు. మంత్రి చందన్ రామ్ దాస్ మృతికి సంతాపంగా బుధవారం నుంచి అన్ని ప్రభుత్వ కార్యాలయాలను మూసివేయాలని ఉత్తరాఖండ్ ప్రభుత్వం నిర్ణయించింది. మూడు రోజులపాటు సంతాపదినాలు ప్రకటించింది. చందన్ రామ్ దాస్ 2007 నుంచి వరుసగా నాలుగుసార్లు బగేశ్వర్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. ధామీ కేబినెట్‌లోనే తొలిసారి చందన్ రామ్ దాస్ కు మంత్రి పదవి దక్కింది.

## విద్యుత్ అంశంలో తెలంగాణపై మోడీ కక్ష

### అనవసర విషయాల్లో తలదూరుస్తున్న బిజెపి

### మండిపడ్డ మంత్రి జగదీశ్వర్ రెడ్డి



**సూర్యాపేట,ఏప్రిల్26 (యదార్థవాది) :** విద్యుత్ అంశంలో కేంద్రం తెలంగాణా గొంతు నొక్కుతుందని, బీజేపీ సర్కార్ కుట్రలు పరాకాష్టకు చేరాయని మోడీ సర్కార్‌పై మంత్రి జగదీష్ రెడ్డి నిప్పులు చెరిగారు. వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే మోదీ ఎత్తుగడలని వ్యాఖ్యానించారు. విద్యుత్ కొనుగోళ్లలో కేంద్రానికి, యన్.ఎల్.డి.సి / యస్ఎల్ డిసిల ప్రమేయం ఉండదన్నారు. ఉత్పత్తి దారులకు డిస్కం లేదా ట్రాన్స్‌కో, జెన్కోల మధ్య కుదిరే ఒప్పందం మాత్రమే అని తెలిపారు. సంబంధం లేకున్నా కేంద్రం తల దూరుస్తుం దని, ముమ్మాటికి ఇది కేంద్రం దాదాగిరినే అని మండిపడ్డారు. బీజేపీ పాలకుల దాదాగిరి వీధి రౌడీలను తలపిస్తుందని, కేంద్రం దిగజారుడుతనానికి ఇది నిదర్శనమన్నారు. మోదీ సొంత రాష్ట్రంతో పాటు బీజేపీ పాలిత రాష్ట్రాల్లో విద్యుత్ సరఫరా చెయ్యలేకనే ఈ కుట్రలని మంత్రి అన్నారు. సూర్యాపేటలో ఆయన మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే ప్రధాని మోదీ కొత్త కుట్రలు పన్నుతున్నారని మండిపడ్డారు. విద్యుత్ కొనుగోళ్లలో కేంద్రానికి ఎన్ఎల్‌డీసీ, ఎస్ఎల్‌డీసీల ప్రమేయం ఏమాత్రం ఉండదన్నారు. అయితే ఉత్పత్తి దారులకు డిస్కం లేదా ట్రాన్స్‌కో, జెన్‌కోల మధ్య కుదిరే ఒప్పందం మాత్రమే ఉంటుందని మంత్రి గుర్తు చేశారు. ఎలాంటి సంబంధం లేకున్నా కేంద్రం తల దూరుస్తు తెలంగాణకు విద్యుత్ సరఫరా చేయొద్దని ఆదేశాలు ఇవ్వడం అంటే తెలంగాణ ప్రజల పట్ల బీజేపీ ఏ స్థాయి కక్ష పెంచుకుందో అర్థం అవుతుందన్నారు. విద్యుత్ సరఫరా దారులు, తెలంగాణకు మధ్య ఒప్పందాలు ఉన్నాయి. ఒకవేళ ఏదైనా తేడా వస్తే ఇరువర్గాలు పరిష్కరించుకుంటాయని, అయితే ఎలాంటి సంబంధం లేని కేంద్రంలోని బీజేపీ పాలకులు మధ్యలో దూరి చేసే దాదాగిరి వీధి రౌడీలను మర్పిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది కేంద్రం దిగజారుడు తనానికి నిదర్శనమని, లేని అధికారాలు తీసుకుని బెదిరింపులకు పాల్పడుతుందన్నారు.మోదీ సొంత రాష్ట్రంతో పాటు బీజేపీ పాలిత రాష్ట్రాల్లో విద్యుత్ సరఫరా చెయ్యలేకనే ఈ కుట్రలు పన్నుతురన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. కేంద్రం కుట్రలను అమలు పరిచేందుకే విద్యుత్ సరఫరా దారులపై కేంద్రం వత్తిడి చేస్తుందని ఎంత ఖర్చు అయినా సరే విద్యుత్ సరఫరాకు ఆటంకం రానివ్వమన్నారు.

## కలెక్టరేట్ ఎదుట బిఎంఎస్ ధర్నా




**కరీంనగర్, ఏప్రిల్ 26 (యదార్థవాది)** కార్మికుల హక్కులను నిర్వీర్యం చేస్తున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల వైఖరికి నిరసిస్తూ భారతీయ మజ్దూర్ సంఘ్ ఆధ్వర్యంలో బుధవారం కరీంనగర్ కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న బిఎంస్ జిల్లా కన్వీనర్ పప్పుల సురేష్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాల అవలంబస్తున్నాయన్నారు.కార్మికుల కనీస హక్కులను నిర్వీర్యం చేస్తున్నాయన్నారు.ఇటీవల ఏప్రిల్ 7,8,9 తేదీల్లో బీహార్ లోని పాట్నాలో జరిగిన బిఎంఎస్ జాతీయ మహాసభల్లో నాలుగు తీర్మానాలు ప్రవేశపెట్టడం జరిగిందని తెలిపారు. సామాజిక భద్రత కోడ్ 2020 ని వెంటనే అమలు చేయాలనీ,కనీస వేతనం బదులు జీవన వేతనం అమలు చేయాలనీ,కాంట్రాక్టు వ్యవస్థను రద్దు చేయాలనీ,.జాతీయ కార్మిక విధానం రూపొందించాల నీ జాతీయ సమావేశంలో తీర్మానించడం జరిగిందని వివరించారు.జాతీయ సమావేశ తీర్మానాల పత్రులను ఇట్టి ధర్నా కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ ద్వారా రాష్ట్రముఖ్యమంత్రి , దేశ ప్రధానమంత్రి కి పంపవలసిందిగా విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు.బిఎంఎస్ తీర్మానాలను తక్షణం అమలు చేయాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కో-కన్వీనర్ పసుల శ్రావణ్,తొర్తి శ్రీనివాస్,రేణిగుంట శంకర్,ఆకులతిరుపతి,ఎండి సుల్తాన్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## పోడు సమస్యలపై కెసిఆర్‌కు చిత్తశుద్ధి ఏదీ

**ములుగు,ఏప్రిల్26 (యదార్థవాది) :** పోడు భూముల సమస్య పరిష్కరించడంలో సీఎం కేసీఆర్‌కు చిత్తశుద్ధి లేదని కాంగ్రెస్ ఎమ్మెల్యే సీతక్క విమర్శించారు. ఇదిగో అదిగో అంటూ ఊరిస్తున్నారని మండిపడ్డారు. చిత్తశుద్ధి ఉంటే వెంటనే జాబితా ప్రకటించాలన్నారు. రైతుల పేర్లు, భూమలు వివరాలను వెల్లడించాలన్నారు. పట్టాలు ఇవ్వక పోగా ఉన్న వాటికి లాక్కున్నారన్నారు. రైతులు కోటీశ్వరులు అయితే ఎందుకు ఆత్మహత్యలు చేసుకుంటారని ప్రశ్నించారు. రైతులను ఆదుకోని పాలన కేసీఆర్‌దని వ్యాఖ్యానించారు.

## నిరుద్యోగ మార్చ్‌తో జోరు

### అధికార పార్టీ లక్ష్యంగా విమర్శలు

**హైదరాబాద్, ఏప్రిల్26 (యదార్థవాది) :** రాష్ట్రంలో రాజకీయాలు రోజురోజుకు వేడీ రాజుకుంటున్నాయి. తెరాస, భాజపా, కాంగ్రెస్‌లు పరస్పర విమర్శ బాణాలు ఎక్కుపెడుతున్నారు. ముఖ్యంగా తెరాస-భాజపా నాయకుల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గమనేలా రాజకీయ పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. అధికార గులాబీ పార్టీపై కాషాయం నిప్పులు చెరుగుతోంది. ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ తాజాగా నిరుద్యోగ మార్చ్‌తో జిల్లాల్లో సభలు పెడుతూ కేసీఆర్ పార్టీపై విమర్శలు ఎక్కుపెడుతున్నారు. తాజాగా పాలమూరులో రెండో యాత్ర ముగిసింది. తొలుత వరంగల్, తరవాత మహబూబ్‌నగర్‌లో జరిగింది. నిరుద్యోగులను మోసం చేశారని, పేపర్లు అమ్ముకున్నారని మండిపడ్డారు. నిరుద్యోగుల ఉసురు తగులుతుందని హెచ్చరిస్తున్నారు. సంక్షేమ పథకాల వైఫల్యం, డబుల్ బెడ్‌రూంలు, నిరుద్యోగ భృతి, ఉద్యోగ నోటిఫికేషన్లు, కాళేశ్వరం నీళ్లు, రైతుల కష్టాలు, ధాన్యం కొనుగోళ్లు.. ఇలా ప్రతి అంశంలో అధికార పార్టీని నిలదీస్తున్నారు పోస్టుల భర్తీ ఎప్పుడంటూ ప్రశ్నించారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీల భర్తీకి జాబ్ క్యాలెండర్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. కాలయాపన లేకుండా అన్ని ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు ఇవ్వాలన్నారు. ఖాళీల భర్తీని ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి ప్రభుత్వం సత్వరమే చర్యలు తీసుకోవాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు. మూడున్నరేళ్లలో ఒక్కో నిరుద్యోగికి రూ.1.20 లక్షల భృతి చెల్లించాలని అన్నారు. ఒప్పంద, పొరుగు సేవల సిబ్బందిని క్రమబద్ధీకరించాలని కోరారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీల భర్తీకి జాబ్ క్యాలెండర్ ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గ కేంద్రాల్లో ప్రభుత్వం శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయాలన్న బండి సంజయ్.. కాలయాపన లేకుండా ఉద్యోగాల భర్తీ చేయడంలో విఫలం అయ్యారని విమర్శించారు.

## ఎడ్‌సెట్ దరఖాస్తు గడువు పొడింపు

**హైదరాబాద్,ఏప్రిల్26 (యదార్థవాది)** ఎడ్‌సెట్ దరఖాస్తు తేదీ గడువు మరోసారి పెరిగింది. బీఎడ్ కాలేజీల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఎడ్‌సెట్ పరీక్ష దరఖాస్తు గడువును మే1 వరకు పొడగిస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. ఎలాంటి లేట్ ఫీజు లేకుండా మే1 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. ఇప్పటికే ఈ ఎగ్జామ్ పరీక్ష దరఖాస్తు గడువును 2సార్లు పెంచారు. జనరల్, బీసీ విద్యార్థులు రూ.750, ఎస్సీ, ఎస్టీ, వికలాంగులు రూ.550 అప్లికేషన్ ఫీజు చెల్లించాల్సి ఉంటుంది.మే 5వ తేదీ నుంచి ఆన్ లైన్‌లో హాల్‌టికెట్స్ డౌన్లోడ్ చేసుకునే అవకాశం ఉంటుంది. మే 18న ఎంట్రన్స్ ఎగ్జామ్ నిర్వహిస్తారు.

## అలయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ గా.. తాళ్లపెల్లి సురేందర్ గౌడ్

**ధర్మారం, ఏప్రిల్26 (యదార్థవాది)** అలయన్స్ క్లబ్ ఆఫ్ ధర్మారం అధ్యక్షులుగా తాళ్ల పెల్లి సురేందర్ గౌడ్ అనతి కాలంలోనే క్లబ్ ఆధ్వర్యంలో 126 సేవా కార్యక్రమాలు చేసి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకువచ్చిన ఘనత సురేందర్ గౌడ్ కు దక్కింది. సురేందర్ గౌడ్ పేద ప్రజలకు సేవ చేయాలని తపనతో తన దృఢ నిశ్చయంతో అనేక సేవా కార్యక్రమాలు చేసి పేద ప్రజల మనస్సులో నిలిచిపోయారు. ధర్మారం మండలంలోని ఎవరైనా పేద ప్రజలకు సహాయం చేయాలని సురేందర్‌కు సమాచారం ఇవ్వగానే వెంటనే స్పందించి వారి ఇంటి వద్దకు వెళ్లి ఆ కుటుంబ సభ్యులకు నేనున్నానంటూ సహాయ సహకారాలు అందించేవారు. అంతర్జాతీయ స్థాయిలో అలయన్స్ క్లబ్ ఆఫ్ ధర్మారంకు సేవా కార్యక్రమాలలో పేరు ప్రతిష్టలు తీసుకువచ్చిన సురేందర్ గౌడ్ జోన్ చైర్మన్ గా పదవి బాధ్యతలు అప్పగించారు.బుధవారం మంచిర్యాల జిల్లా, కేంద్రంలోని ఎం కన్వెన్షన్ హాల్ లో జరిగిన అలయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ 2వ డిస్ట్రిక్ట్ ఇంస్టాలేషన్ 2023-24 కార్యక్రమంలో జోన్ చైర్మన్ గా తాళ్ల పెల్లి సురేందర్ గౌడ్ పదవి బాధ్యతలు స్వీకరించి, ప్రమాణ స్వీకారం చేశారు.అలయన్స్ క్లబ్ ఆఫ్ ధర్మారంకు ప్రెసిడెంట్ గా విజయవంతంగా పలు సేవా కార్యక్రమాలు చేసినందుకుగాను సురేందర్ ను జోన్ చైర్మన్ గా జిల్లా కార్యవర్గం ఏకగ్రీవంగా నిర్ణయించింది.జోన్ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసి, బాధ్యతలు చేపట్టిన తాళ్లపెల్లి సురేందర్ గౌడ్ కు ప్రత్యక్షంగా పరోక్షంగా పలువురు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.డిస్టిక్ గవర్నర్ 258 సిరిపురం రాజేష్ ,సిరిపురం సత్యనారాయణ ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డిస్ట్రిక్ట్ 258 జాయింట్ ట్రెజర్ సౌత్ మల్టిపుల్ కౌన్సిల్ ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్, ఇన్స్టాలేషన్ ఆఫీసర్ ఫాస్ట్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్, చీఫ్ గెస్ట్ బి తిరుపతి రాజు,ఫాస్ట్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్, విడిజి1, క్యాబినెట్ సెక్రటరీ ఇల్లందు కిషోర్, క్యాబినెట్ ట్రెజర్ కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, అప్పాల శ్రీధర్, వి డి జి 2 కే శ్రీనివాస్, క్యాబినెట్ పిఆర్ఓ శ్రీనివాస్,డి.బి.జి ఎం ఎఫ్ నవీన శెట్టి ఇంటర్నేషనల్ డైరెక్టర్ ఏ ఏ సి ఐ,క్యాబినెట్ సెక్రటరీ ఇల్లందు కిషోర్ కుమార్,బొజ్జ మధుసూదన్ డైరెక్టర్ పశువుల సతీష్ కుమార్ ఏసిసిఐ, డిస్టిక్ గవర్నర్




137 నాగేశ్వర్,కచం సతీష్ రీజియన్ చైర్మన్1 వెంకటేశ్వర్లు రీజియన్ చైర్మన్2, శ్రీనివాస్ జోన్ చైర్మన్,రేణుక జోన్ చైర్మన్ 3, అలయన్స్ క్లబ్ ఆఫ్ ధర్మారం అధ్యక్షులు కొత్త మోహన్,సెక్రటరీ మామిడిశెట్టి శ్రీనివాస్,ట్రెజరీ ఎలిగేటి మహేందర్, పిఆర్ఓ బైరి చంద్రమౌళి, అచివర్స్ ధర్మారం అధ్యక్షులు కోరుకంటి స్వామి అలయన్స్ క్లబ్ ఆఫ్ రాజరాంపల్లి అధ్యక్షులు గెల్లు చంద్రశేఖర్,సెక్రటరీలు ట్రెజరీలు పి. ఆర్.ఓ లు క్లబ్ సభ్యులు అమరపల్లి నారాయణ,కందుల సతీష్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం ఆదుకుంటుంది..

# జిల్లా అదనపు కలెక్టర్ ఎన్ ఖీమ్యా నాయక్

**గంభీరావుపేట, ఏప్రిల్ 26 (యదార్థవాది):** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలోని పలు గ్రామాలలో వడగండ్ల వానతో నష్టపోయిన రైతులు అధైర్యపడొద్దని, ప్రభుత్వం ఆదుకుంటుందని జిల్లా అదనపు కలెక్టర్ ఎన్ ఖీమ్యా నాయక్ రైతులకు భరోసానిచ్చారు. రాత్రి కురిసిన అకాల వర్షాలకు రాజన్న సిరిసిల్ల జిల్లాలో పంటలు దెబ్బతిన్నాయి ఈ నేపథ్యంలో గంభీరావుపేట, మండలాల్లోని గొరింటాల, మల్లు పల్లె, గ్రామాల్లో జిల్లా అదనపు కలెక్టర్, రైతు బంధు సమితి అధ్యక్షులు గడ్డం నర్సయ్య, బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, జిల్లా వ్యవసాయ, ఉద్యానవ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి పర్యటించారు. వడగండ్ల వర్షాలతో దెబ్బతిన్న పంటలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. రైతులతో సమావేశం అయ్యారు. పంటనష్టం వివరాలను రైతులను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో జరిగిన పంట నష్ట తీవ్రతపై నివేదిక సిద్ధం చేయాల్సిందిగా రాష్ట్ర మంత్రి తారక రామారావు జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి తమకు ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. మంత్రి ఆదేశాలతో ఇప్పటికే రెవెన్యూ, వ్యవసాయ, ఉద్యానవన అధికారులు జిల్లాలో పంట క్షేత్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ నష్టపోయిన రైతుల వివరాలను సేకరిస్తున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ తెలిపారు. అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులు అధైర్యపడవద్దని ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా



ఉంటుందని జిల్లా కలెక్టర్ వారికి భరోసా ఇచ్చారు. నష్ట వివరాలు రాగానే ప్రభుత్వానికి నివేదించి నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందేలా చూస్తామని చెప్పారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ పలు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు రానున్న రెండు రోజులు జిల్లాలో అకాల వర్షాలు కురిసే అవకాశం ఉన్న దృష్ట్యా ప్రతిక్షణం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రైతులు కొనుగోలు కేంద్రాలకు తెచ్చిన ధాన్యాన్ని టార్పాలిన్‌లో తడవకుండా కప్పి ఉంచాలన్నారు. కొనుగోలు చేసిన దాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు తరలించాలని, ఎక్కడా ఎటువంటి అలసత్వం వహించరాదని తెలిపారు.



వీరి వెంట, ఎంపీపీ వంగా కరుణ, జెడ్పిటిసి కొమిరిశెట్టి విజయ,ఆయా గ్రామాల సర్పంచులు, సెస్ డైరెక్టర్ గొరినేని నారాయణరావు, ఆర్ బి ఎస్ మండల కన్వీనర్ ధ్యానబోయిన రాజేందర్, సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి, మండల తహసిల్దార్ మధుసూదన్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాపగారి వెంకటస్వామి గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు హమీద్, సీనియర్ నాయకులు, వంగ సురేందర్ రెడ్డి, కొమిరిశెట్టి లక్ష్మణ్, కమ్మరి రాజారాం, గోగు లింగం యాదవ్, లచ్చయ్య అధికారులు రైతులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇర్రిపాకలో.. గడపగడపకు జగనన్న పథకాలు



**జగ్గంపేట, ఏప్రిల్ 26 (యదార్థవాది)** జగ్గంపేట మండలం ఇర్రిపాక లో గ్రామంలో బుధవారం గడపగడపకు మన ప్రభు త్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా చంటిబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రతినియో జకవర్గంలో విజయవంతం అవుతుందని ఆయన చెప్పారు. దీనిలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా నేటికీ కోటి కుటుంబాల గడపలను సందర్శించడం జరిగిందన్నారు. గత ప్రభుత్వంలో పేద ప్రజలకు చేసేదేమీ లేదని ఇప్పుడు ఏవో చేశామని చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. పేద ప్రజలు సంక్షేమం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందజేస్తున్నారని చెప్పారు. రానున్న కాలంలో వైయస్సార్ కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని చంటిబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట ఎంపీపీ అత్తులూరి నాగబాబు కిర్లంపూడి ఎంపీపీ తోట రవి మార్కెట్ చైర్మన్ జనపరెడ్డి బాబు గండేపల్లి ఎంపీపీ సెలగల దొరబాబు జగ్గంపేట ఎండిఓ హరికృష్ణ సచివాలయం వైయస్సార్ కాంగ్రెస్ నాయకులు కృష్ణార్జున అధికారులు గ్రామ సర్పంచులు కాట్రాళ్లపల్లి ఉప సర్పంచ్ రాంబాబు వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గీత కార్మికుడి మృతి

### ప్రమాదవశాత్తుతాటి చెట్టుపై నుండి కిందపడ్డ అబ్బయ్య గౌడ్



**అబ్దుల్లాపూర్ మెట్, ఏప్రిల్ 26 (యదార్థవాది)** తాటి చెట్టుపై నుండి కిందపడి గీత కార్మికుడు మృతి చెందిన ఘటన బుధవారం అబ్దుల్లాపూర్ మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఇన్స్పెక్టర్ మన్మోహన్ తెలిపిన వివరాల ప్రకారం అబ్దుల్లాపూర్ మెట్ మండలం అనాజ్ పూర్ గ్రామానికి చెందిన కారింగుల అబ్బయ్య గౌడ్ ఇచ్చిన పిర్యాదు ఏమనగా తన తండ్రి కారింగుల సత్తయ్య గౌడ్(56), రోజుమాదిరిగానే బుధవారం కల్లు గీయడం కోసం మా ఊరిలోని సర్వే నం.248, టి.పాపిరెడ్డి పొలంలోతాటి చెట్టు ఎక్కి ప్రమాదవశాత్తు చెట్టు మీద నుండి కింద పడిపోయాడు. ఈ ఘటనలో తన తండ్రి సత్తయ్య తలకు, శరీర భాగాలకు తీవ్ర గాయాలు కావడంతో వనస్థలిపురంలోని ఏరియా ఆసుపత్రికి తరలించగా అక్కడ వైద్యులు పరీక్షించి అతను చనిపోయాడని తెలిపారని అబ్బయ్య ఫిర్యాదు చేసారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## కళా భవన నిర్మాణం కార్పొరేటర్ మరుపల్ల రవి



**వరంగల్, ఏప్రిల్ 26 (యదార్థవాది):** వరంగల్ నగరంలో ఎంతోమంది కళాకారులు ఉన్న డివిజన్లో సాంస్కృతిక రంగానికి ఉపయోగపడు విధంగా కళాభవన్ ను నిర్మిస్తున్నామని 40 వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు. మహా నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో 9 లక్షల సాధారణ నిధులతో మంజూరైన దాన్ని శంకుస్థాపన చేశారు. కరీమాబాద్ వాటర్ ట్యాంక్ సమీపంలో గల కళాభవన్ అసంపూర్తిగా నిర్మాణం జరిగినందున అసాంఘిక శక్తులకు అడ్డగా మారిచుట్టు ప్రక్కనగలప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రజలు అనేక సార్లు విన్నవించినందున బ్యాలెన్స్ వర్క్ క్రింద మంజూరైన నిధులతో పూర్తి స్థాయిలో నిర్మించుటకు చొరవ చూపిన అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మరుపల్ల భాగ్య లక్ష్మి వర్క్ ఇన్స్పెక్టర్ గుమ్మడి సుధాకర్ ఓరుగల్లు కళాపరిషత్ సంస్థ అధ్యక్షులు ఏర కోటేశ్వర్ ప్రధాన కార్యదర్శి కాజీపేట తిరుమలయ్య ఆకు తోట లక్ష్మణ్ రాసమల్ల కుమార్ స్వామి రాయిశెట్టి విద్యాసాగర్ సోల్తి బాలాజీ గౌడ్ బొరిశెట్టి తులసీదాస్ పొగాకు దిలీప్ నామని ఓం ప్రకాష్ డివిజన్ అధ్యక్షులు పూజారి విజయ్ వనం కుమార్, పగిలిశెట్టి అనిల్ కోరే కృష్ణ ఎలగొండ రవి మరుపల్ల గౌతం వంగరి సురేష్ బోరిగంశ్రీదేవి దూడకోమురెల్లి కుండే క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## వడగండ్ల వర్షం రైతన్నలకు నష్టం

### రైతులను ఆదుకోవాలని బిజెపి డిమాండ్



**గంభీరావుపేట, ఏప్రిల్ 26 (యదార్థవాది)** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలోని నాగంపేట, మల్లు పల్లి, గజ సింగవరం పలు గ్రామాలలో మంగళవారం సాయంత్రం భారీ వడగండ్ల వర్షం కురవడంతో రైతులకు తీరని నష్టం వాటిల్లడంతో ఈరోజు మండల భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు గంట అశోక్, మాజీ సెస్ డైరెక్టర్ కొక్కు దేవేందర్ యాదవ్ తో నష్టపోయిన పంట పొలాలను సందర్శించి రైతులను పరామర్శించి, పలు గ్రామాలలో దాదాపు రెండు వేల ఎకరాల వరకు పంట నష్టం వాటిల్లిందని, సంబంధిత వ్యవసాయ అధికారుల చేత సర్వే చేయించి, రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని మండల భారతీయ జనతా పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు మద్దుల రాజిరెడ్డి, మైనారిటీ మోర్చా అధ్యక్షులు వాజీదు హుస్సేన్, భాష వేణి రవీందర్ రంగు దేవరాజు శ్రీశైలం యాదవ్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

సంవత్సరాలు గడిచినా..

## అమలు నోచుకోని కేసీఆర్ హామీలు

### మేడేపల్లి గ్రామంలో వరి మామిడి, మొక్కజొన్న పంటల పరిశీలించిన పొంగులేటి

**ముదిగొండ, ఏప్రిల్ 26 (యదార్థవాది)** సంవత్సరాలు గడిచినా మన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీలు అమలు కావని ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఎద్దేవా చేశారు. ముదిగొండ మండల పర్యటనలో భాగంగా మేడేపల్లి గ్రామంలోని వరి, మామిడి,మొక్కజొన్న పంటలను పరిశీలించారు.అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని అయన డిమాండ్ చేశారు.బోనకల్ మండలంలో ఇటీవల సీఎం కేసీఆర్ పర్యటించినప్పుడు గంటల వ్యవధిలో రైతులకు ఇస్తానన్న నష్టపరిహారం నేటికీ 45 రోజులు గడిచినా పరిహారం అందలేదన్నారు.సంవత్సరాలు గడిచినా ఆయన హామీలు అమలు కావని కేసీఆర్ ను విమర్శించారు. రైతుల ఉసురు తప్పకుండా సీఎంకు,ఆయన ప్రభుత్వానికి తగులుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా తహసీల్దార్ కార్యాలయం ఎదుట తమ డిమాండ్లను పరిష్కరించాలని గత పదిరోజులుగా గ్రామదీపికలు చేస్తున్న సమ్మెకు సంఘీభావం తెలిపి మాట్లాడారు.మాదాపురం, యడవల్లి గ్రామాల్లోనూ పొంగులేటి పర్యటించి బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం అందించారు. పలు ప్రయివేటు కార్యక్రమాల్లోనూ పొంగులేటి



పాల్గొన్నారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట డాక్టర్ కోట రాంబాబు,దేవరపల్లి అనంతరెడ్డి,బత్తుల వెంకట్రావు, చావగాని వెంకన్న ప్రసాద్, జూలకంటి సంజీవరెడ్డి, వట్టికూటి సైదులు గౌడ్, కందుల రంగారావు,వాకా వెంకటేశ్వర రెడ్డి,ఏలూరి హనుమంతరావు,జూలకంటి వెంకట రెడ్డి, మోర్తాల నాగార్జున రెడ్డి, దేవరపల్లి రాఘవ రెడ్డి, మీగడ శ్రీనివాస యాదవ్, వాకదాని కన్నయ్య, లింగా రెడ్డి, సోమా అంకిరెడ్డి, కొండా రామారావు, సతీష్, నెల్లూరి భద్రయ్య, పొంగులేటి యూత్ నాయకులు, పొంగులేటి జన సైనికులు అధిక సంఖ్యలో ఉన్నారు.

## మే డే ప్రాధాన్యతను.. తగ్గించేందుకు కేంద్రం కుట్ర

### మేడే వారోత్సవాలను జయప్రదం చేయండి

**మునుగోడు, ఏప్రిల్ 26 (యదార్థవాది)** ప్రపంచ కార్మికుల దినోత్సవం పురస్కరించుకొని మే 1వ తేదీ నుండి7 వరకు మే డే వారోత్సవాలను వాడ వాడల ఘనంగా నిర్వహించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ తెలిపారు. మర్రిగూడలో మేడే సన్నాహక సీఐటీయూ విస్తృతస్థాయి సమావేశం సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎర్పుల యాదయ్య అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా కుల మతాల కతీతంగా నిర్వహించుకునే ఏకైక పోరాట దినం మే డే ను కార్మికులందరూ ఐక్యంగా ఘనంగా నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. 1886లో అమెరికాలోని చికాగో నగరంలో 8గంటల పని విధానం కోసం పరిశ్రమ యజమానులకు కార్మికులకు మధ్య జరిగిన పోరాటంలో అనేక మంది కార్మికులు ప్రాణాలు వదిలారని,వారి రక్తంలో తడిసిన జెండా ఎర్ర జెండా కార్మికుల పక్షాన, వారి హక్కుల పరిరక్షణ కోసం అనేక ఉద్యమాలు సాగిస్తూ నేడు 138వ కార్మిక దినోత్సవం జరుపుకోవడానికి సన్నద్ధమైందని ఆయన తెలిపారు. గతం కంటే నేడు జరగబోయే మేడే ఉత్సవాలు ఒక ప్రాధాన్యతను సంతరించుకో బోతున్నాయని, కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం దేశంలో మేడే విశిష్టతను దెబ్బతీసే ప్రయత్నాలు చేస్తుందని, విశ్వకర్మ జయంతిని కార్మిక దినోత్సవం గా జరుపుకోవాలని కుటిల ప్రయత్నం చేస్తుందని ఇటువంటి




దుర్మార్గమైన చర్యలను కార్మిక వర్గం ముక్త కంఠంతో ఎదుర్కోవాలని ఆయన పిలుపునిచ్చారు. బిజెపి మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని,కార్మిక కోడ్ లను తీసుకొచ్చి కార్మికుల హక్కులను కాలరాసే ప్రయత్నం చేస్తుంది ఆయన అన్నారు. ఈ సమావేశంలో ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్షులు నాంపల్లి చంద్రమౌళి మునుగోడు సిఐటియు మండల కన్వీనర్ వరికుప్పల ముత్యాలు నీలకంఠం రాములు మోగుదాల వెంకటేశం, జెర్రిపోతుల ధనంజయ గౌడ్,సైదా బేగం కొట్టం సత్తయ్య చల్లం ముత్యాలు ఒంపు ముత్తమ్మ, అయిత పాక పద్మ, ఏపూరి ముత్తయ్య లపంగి నరసింహ నక్క నరసింహ కవిత, గిరి విష్ణుతదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం కొనని ధాన్యాన్ని నేనే కొంటా.. బోధన్ ఎమ్మెల్యే షకీల్ ఆమేర్

**ఎడపల్లి, ఏప్రిల్ 26 (యదార్థవాది)** బోధన్ నియోజకవర్గంలో గత కొన్ని రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలకు వడగండ్ల వానకు నష్టపోయిన రైతుల ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తిరస్కరిస్తే అట్టి ధాన్యాన్ని తానే కొంటానని బోధన్ ఎమ్మెల్యే షకీల్ పేర్కొన్నారు. బుధవారం ఎడపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన టిఆర్ఎస్ పార్టీ బోధన్ నియోజకవర్గ మినీ ప్లీనరీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం తన రైస్ మిల్లులకు ధాన్యం కేటాయింపులు జరిపితే బియ్యాన్ని తిరిగి ఇవ్వడం లేదంటూ అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని, ఫలితంగా తాను ఈసారి ప్రభుత్వం నుండి ధాన్యాన్ని తీసుకోవడం లేదని అన్నారు. తన రైస్ మిల్లులకు ధాన్యం కేటాయింపులు జరిపితే వద్దని తాను తిరస్కరించినట్లు ఆయన తెలిపారు. అందుకే బోధన్ నియోజకవర్గంలో తడిసిన ధాన్యాన్ని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో తిరస్కరించిన ధాన్యాన్ని, ప్రభుత్వం నుండి కాకుండా నేను నా సొంత ఖర్చులతో రైస్ మిల్లుల కోసం తీసుకోవాలని నిర్ణయించినట్లు ఎమ్మెల్యే తెలిపారు బోధన్ నియోజకవర్గంలో రైతులు వడగండ్ల వాన వల్ల ధాన్యం తడిసిపోయిన వాటిని ఎవరు కొనుగోలు చేయకపోయినా చింతించవద్దని అట్టి ధాన్యాన్ని కొనుగోలు చేయడానికి నేనున్నానని ఎమ్మెల్యే రైతులకు హామీ ఇచ్చారు. అకాల వర్షాలకు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఆదుకునే విధంగా తాను శాయశక్తుల కృషి చేస్తానని అన్నారు. వర్షాలకు పంట నష్టపోయిన వివరాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని రైతులకు న్యాయం చేకూరుస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా క్లీనరీలో ప్రభుత్వం ప్రజల కోసం ప్రవేశపెట్టిన ఇతర పథకాలు సంక్షేమ




కార్యక్రమాలు అభివృద్ధి వంటి విషయాలపై ధన్యవాదాలు తెలిపే తీర్మానాలను ప్లీనరీలో టిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఆత్మీయ సమ్మేళనాన్ని త్వరలో ఏర్పాటు చేయనున్నట్లు ఎమ్మెల్యే షకీల్ క్లీనరీలో అంతకుముందు ఆయన పార్టీ ప్లీనరీని జ్యోతి వెలిగించి ఈ సందర్భంగా అమరవీరులకు నివాళులర్పించారు తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ దాదన్న గారి విట్టల్ రావు, చైర్ పర్సన్ రజిత యాదవ్, జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షులు శ్రీనివాస్, నవీపేట్ ఎంపీపీ శ్రీనివాస్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు బుద్ధి రాజేశ్వర్ గిర్దావర్ గంగారెడ్డి వెంకటేశ్వరరావు దేశాయ్, డి శ్రీరామ్, ఎల్లయ్య యాదవ్ ఆకుల శ్రీనివాస్, బీర్కూరు బుజ్జి, మల్కా రెడ్డి బోధన్ ఎంపీపీ బుద్ధ సావిత్రి, ఎడపల్లి రెంజల్ నవీపేట్ బోధన్ మండలాలకు చెందిన టిఆర్ఎస్ పార్టీ నాయకులు సర్పంచులు ఎంపీటీసీలు పార్టీ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జడ్పిటిసికి.. పంచాయతీ కార్యదర్శుల వినతి పత్రం

**మదనాపురం, ఏప్రిల్ 26 (యదార్థవాది):** సమస్యలను పరిష్కరించాలని ఆయా గ్రామాల పంచాయతి కార్యదర్శులు వినతి పత్రం అందజేశారు. మదనాపురం మండల కేంద్రంలో జడ్పిటిసి కృష్ణయ్య యాదవ్ ని కలుసుకొని ప్రధానమైన



డిమాండ్లపై వివరించారు. గ్రామాల అభివృద్ధిలో చురుకుగా విధులను నిర్వహిస్తున్న పంచాయతి కార్యదర్శుల సమస్యలు ఎక్కడివక్కడే పడక వేశాయని వెల్లడించారు.ఈ సందర్భంగా జడ్పిటిసి కృష్ణయ్య యాదవ్ మాట్లాడారు.దేవరకద్ర శాసనసభ్యులు ఆల వెంకటేశ్వర్ రెడ్డి సహకారంతో ప్రభుత్వ దృష్టికి సమస్యలను తీసుకెళ్ళి న్యాయం చేస్తానని సూచించారు.

## శివ్వంపేటలో... అభివృద్ధి పనులు ప్రారంభం

### హాజరైన ఎమ్మెల్యే మదన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**మెదక్, ఏప్రిల్ 26 (యదార్థవాది):** జిల్లాలో ఉన్న శివ్వంపేట మండలం గోమారంలో వివిధ అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ రాజర్షి షా నర్సాపూర్ శాసనసభ్యులు మదన్ రెడ్డి తో కలిసి బుధవారం నాడు ప్రారంభించారు. ముందుగా కోటి 66 లక్షలతో నిర్మించిన మిషన్ భగీరథ మంచి నీటి ట్యాంక్ ను, యస్ .డి.ఎఫ్ క్రింద 20 లక్షలతో నిర్మించిన సి.సి.రోడ్డు ను, ఎన్.ఆర్.ఈ.జి.యెస్ క్రింద 30 లక్షలతో నిర్మించిన సి.సి.రోడ్డు, డ్రైనేజి పనులను, మీ సేవ కేంద్రాన్ని ప్రారంభించారు. ఐదు గ్రామాల కోసం ఫ్లెమింగ్ కంపెనీ అందజేసిన వైకుంఠ రథాన్ని ప్రారంభించారు. ప్రాథమిక సహకార సంఘం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆకాలవర్షాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని పల్లపు ప్రాంతాలలో ధాన్యం కుప్పలు వేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్ ఎంపిపి హరికృష్ణ జెడ్పి కో అప్షన్ సభ్యులు మన్సూర్ ఆత్మ కమిటీ చైర్మన్ వెంకట్ రెడ్డి, ఏంఆర్ఓ. ఎంపిడిఓ సర్పంచు తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ దీక్షా పరులకు అన్నదానం



**చిగురు మామిడి, ఏప్రిల్ 26 (యదార్థవాది):** షష్టి తిథిని పురస్కరించుకొని కరీంనగర్ జిల్లా చిగురు మామిడి శివారులోని శ్రీస్వయంభు పాంబండ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయంలో గల శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వార్లకు అత్యంత వైభవపేతగా అంగరంగ వైభవంగా స్వామి వార్లకు పంచామృత సహిత అభిషేక పూజ కార్యక్రమాలను గురు హూమేష్ స్వామీజీ చేతుల మీదుగా బుధవారం అత్యంత వైభవ పేతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సుదూర ప్రాంతాల నుంచి భక్తులు హైదరాబాద్ వరంగల్ కరీంనగర్ జనగాం జమ్మి కుంట సిద్దిపేట్,కోహెడ సైదాపూర్ ఎల్కతుర్తి, భీమదేవరపల్లి,హుస్నాబాద్ గ్రామాల పరిసర ప్రాంతాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులై, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమము నిర్వహించారు.అనంతరం ఆలయంలో హనుమాన్ మాల దీక్ష పరులకు 9వ రోజు నిత్య అన్నదానములో భాగంగా ఎంపీపీ కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి దంపతులు,సంజన రెడ్డి దామోదర్ రెడ్డి,సంతోష్ రెడ్డిలు అన్నదాన బిక్షను ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ కౌన్సిలర్ వాలా సుప్రజ నవీన్ రావు నియోజకవర్గ నాయకులు పిడిశెట్టి రాజు,ఆలయ ధర్మకర్తలు భక్తులు కొలుగూరి మోహన్ రెడ్డి తేరాల సత్యనారాయణ,చిట్టుమల్ల విశ్వనాథం తేరాల అమర్,శివ,స్వామి,గణేష్, వేణు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ లో చేరిన.. కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్



**తాండూరు, ఏప్రిల్ 26(యదార్థ వాది) :** కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ వరాల శ్రీనివాసరెడ్డి ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి వరాల శ్రీనివాస్ రెడ్డిని బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. శ్రీనివాస్ రెడ్డి తో పాటు వంద మంది యువకులు బిఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ వరాల శ్రీనివాస్ రెడ్డి 13వ వార్డులో భారీ సభను ఏర్పాటు చేశారు. సభలో ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఇంకా ఎవరైనా కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు బిఆర్ఎస్ పార్టీలో చేరాలనుకునే వారికి పార్టీ ఆహ్వానించడంజరుగుతుందని తెలిపారు. తాండూరు నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు. 13వ వార్డు అభివృద్ధికి అధిక నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చారు. 40 ఏళ్లలో చేయని అభివృద్ధి నాలుగు సంవత్సరాలలో చేయడం జరిగిందని స్పష్టం చేశారు. తాండూరు రూపురేఖలు మార్చడమే తన లక్ష్యం అన్నారు. కౌన్సిలర్ వరాల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తాండూరు కాంగ్రెస్ పార్టీలో నాయకత్వ లోపం ఉందని, తద్వారా ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజు గౌడ్ మున్సిపల్ వైస్ చైర్మన్ దీపా నర్సింలు టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అప్పు, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నరుకుల నరేందర్ గౌడ్, కౌన్సిలర్లు నాయకులు కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

PRINTER, PUBLISHER, EDITOR AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, Printed at MEGHA Printers, H.No.11-52, Indira Nagar, Siddipet - 502 103. E-mail: yadaardhavadhieditor@gmail.com
TEL TEL No.: 02022 # 11-52, INDRA NAGAR, PRASHANTH NAGAR, SIDDIPET - 502 103. PUBLISHED FROM: HO # 1-3-183/40/46/29, GANDHI NAGAR, HYDERABAD - 500 080.